# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



**38 - చివరి భోజనము**

(THE LAST SUPPER)

సమర్పించినవారు

# 38 - చివరి భోజనము

## (THE LAST SUPPER)



## 38 - చివరి భోజనము (THE LAST SUPPER)

*మత్తయి 26:26-28*

యేసు చనిపోవుటకు ముందు రాత్రి, పస్కాను ఆచరించుటకు ఆయన తన శిష్యులను కలుసుకొనెను. ఐగుప్తు దాస్యమునుండి గొర్రెపిల్ల రక్తము ఏవిధముగా తమను రక్షించినదో జ్ఞాపకము చేసుకొనుటకొరకు ఈ పస్కాను ఆచరించుదురు. శిష్యులతో తన చివరి భోజన సంధర్భములో తానే నిజమైన పస్కా పశువునని వారికి యేసు చెప్పెను. పాపబానిసత్వమునుండి వారిని రక్షించుటకు తానే పస్కాపశువుగా యేసు రావలసివచ్చెను.

చివరి భోజనము తరువాత తన మరణమును జ్ఞాపకముచేయు ఒక క్రొత్త విషయమును తన శిష్యులకు ఇవ్వబోతున్నానని యేసు చెప్పెను. ఆయన ఒక రొట్టెను చేత పట్టుకొని దానిని ముక్కలుగా విరచి ఒక్కొక్క ముక్కను ఒక్కొక్కరికి ఇచ్చెను. యేసు ఆ రొట్టెను భుజింపమని వారితో చెప్పెను. వారు దానిని తినుచుండగా, యేసు "పుచ్చుకొని తినుడి, ఇది నాశరీరము" అని చెప్పెను. తరువాత ఆయన ఒక పాత్రను తీసుకొని కృతజ్ఞతలు తెలిపి వారికి ఇచ్చెను. వారు దానిలోనిది త్రాగుచుండగా, యేసు "దీనిని త్రాగుడి, అనేకుల పాపక్షమాపణ కొరకు చిందించబడిన నా రక్తము" అని చెప్పెను.

దేవుని శిక్షను ఖచ్చితముగా అనుభవించవలసిన అనేక చెడ్డ పనులు మనము చేసియున్నాము. కాని మనకు బదులుగా వాటికొరకు యేసు ఆ శిక్షను పొందెను.

ప్రార్థన

ప్రభువైన యేసూ! మీరు నన్ను ప్రేమించి నాకొరకు మరణించినారని నేను నమ్ముచున్నాను. దేవునిని మరియు నా పొరుగువారిని బాగుగ ప్రేమించుట నాకు నేర్పుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మత్తయి 11:28 "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును."

# బైబిల్ లోని జీవులు

## పక్షి



గూటిలో ఉన్న తమ పిల్లలను పెంచి పోషిస్తున్న పెద్ద పక్షులను ఎప్పుడైనా చూచితిరా? అవి తమ పిల్లలకు కావలసిన ఆహారమును కనుగొనుటకు అనేక సార్లు ప్రయాణము చేయును. ఈ ప్రయాణ క్రమములో ఈ పక్షులు శత్రువుల కంటపడుచు ప్రమాదములో పడుచుండును. తమ పిల్లలకొరకు ఆహారమును వెదికే పనిలో తాము చంపబడుదమని తెలిసికూడా అవి తమ పనిని ఆపకుండా చేయును.

యేసు తాను చంపబడపోవుచున్నాడని తెలిసికూడా తన శిష్యులను పోషించుటకు తన సమయమును ఉపయోగించినాడు.

# యోహాను 3:16-18

[16]దేవుడు ఈ ప్రపంచప్రజల్ని ఎంతగానో ప్రేమిం
చాడు. తన ఒక్కగానొక్క కుమారుణ్ణి ఈ ప్రపంచం
లోకి పంపాడు. ఆయన్ని నమ్మిన వాళ్ళెవ్వరూ నాశనం
కాకూడదని, వాళ్ళు అనంత జీవితం పొందాలనీ ఆయన
ఉద్దేశ్యం. [17]దేవుడు తన కుమారుని ద్వారా ఈ ప్రపం
చానికి రక్షణనివ్వటానికే గాని తీర్పు చెప్పటానికి పంప
లేదు. [18]తన కుమారుణ్ణి నమ్మినవానికి ఆయన శిక్ష
విధించడు. నమ్మని వానిపై, అనగా తన ఏకైక కూమా
రుణ్ణి నమ్మ లేదు కనుక, యిదివరకే శిక్ష విధించాడు.

Translated by CLCI Bible College - Nidubrolu